సమన్వయంతో సమగ్రాభివృద్ధి సాధిస్తాం

జెడ్పీ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషిచేస్తామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు , అధికార అనధికారులను ఆయన నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. శనివారం తన జెడ్పీ సమావేశ మందిరంలో మీడి యా సమావేశంలో మజ్జి శ్రీనివాసరావు మాట్లాడారు. 2022లో ఉమ్మడి జిల్లాలో అనేక మార్పులు జరిగాయన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాడిందన్నారు. కరోనా ఇబ్బందుల నుంచి బయటపడి విజయనగర ఉత్స వాలు, పైడితల్లి అమ్మవారి పండగ జరుపుకోవడం సంతోషం కలిగించిందన్నారు. ఖరీఫ్‌లో రైతుల ధాన్యం సేకరణను చేయడంతో పాటు వారి అకౌంట్ లో డబ్బు జమ చేయడం కూడా జరుగుతోందన్నారు. పంటలు కూడా బాగా పండా యన్నారు. చీపురుపల్లి, బొబ్బి లి రెవె న్యూ డివిజన్లు ఏర్పాటు జరి గిందన్నారు. అలాగే గురజాడ జె ఎన్ టియు ఏర్పాటు చేసుకున్నామన్నారు. వైద్య కళాశాల పనులు జరుగుతున్నా యన్నారు. కొత్త సంవత్సరంలో 9800 కొత్త పింఛనులు జిల్లాలో మంజూరు చేయడం జరుగుతోందన్నారు.అలాగే సిఎం జగన్మోహన్ రెడ్డి తనకు పార్టీ అధ్యక్షునిగా అవకాశం కల్పించారని, కార్యకర్తలకు అందుబాటులో వుంటూ పార్టీని ముందుకు నడిపించడం జరుగుతోంద న్నారు. 2023లో ఉపాధిపై దృష్టిపెడతామని శ్రీనివాసరావు తెలిపారు. భోగా పురం ఎయిర్‌పోర్ట్ వల్ల అనేక ఉగ్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. జిల్లాలో 4800 పింఛన్లు ఆడిట్ జరిగిందని,వాటిలో 2500 పింఛనులు క్లియర్ అయ్యా యన్నారు. సమావేశంలో కెవి సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి జగన్ ప్రభుత్వం ప్రతీక

విశాలాంధ్ర-డెంకాడ : మండలంలోని మోపాడ సచివాలయం పరిధిలోని జగన్నాధపురం (సంత పేట) గ్రామంలో శనివారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడేళ్ల కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరించడం తో పాటు, ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వివరించారు. జగన్ ప్రభుత్వం వచ్చాక తమకు చాలా మేలు జరుగుతోందని లబ్దిదారులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి వచ్చాక ఇంటి పెద్ద కొడుకుగా, పెద్దన్నగా అందరినీ సాకుతున్నారని, ప్రజలకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. ప్రజలందరి ఆశీర్వాదాలు మన సీఎం జగన్‌కు అందించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం పై ఎల్లవేళలా ఉండాలని దీవించాలని కోరారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గడిచిన మూడేళ్ల కాలంలో కరోనా వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటూ సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర ముఖ్యమంత్రి జగన్‌కు దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో దేంకాడ మండల పరిషత్ అధ్యక్షులు బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎం.పి.పి.లు తమ్మినాయుడు సర్పంచులు, ఎం.పి.టి.సి.లు మరియు రాష్ట్ర డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : 2023 సంవత్సర నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కరోనా తర్వాత 2022 లో ప్రజలంతా సాధారణ స్థితిలోకి వచ్చి పండగలు, ఉత్సవాలను జరుపుకోవడం జరిగిందన్నారు. సిపిఐ కార్యకర్తలకు, జిల్లాలో ఉన్న అన్ని సమితి సభ్యులకు, అనుబంధ సంఘాలకు, అధికార యంత్రాంగానికి, జర్నలిస్టు సోదరులకు, జిల్లా ప్రజలకు 2023 సంవ త్సరం సుఖ సంతోషాలు కలుగజేయాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అలాగే విద్యార్థులంతా రానున్న పరీక్ష ల్లో ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. 2023 లో సిపిఐ పార్టీ మరింత ముందుకెళుతుందన్నారు.

ప్రభుత్వ అధికారులందరూ గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-రామభద్రపురం: ప్రభుత్వ అధికారులందరూ గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి గోవిందరావు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులందరూ గ్రామాలలో ఉన్న స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల దృష్టికి తీసుకుని వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమమణి మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొన్నారు.

నేడు మంత్రి బొత్స పెంచిన పింఛను అందజేత

విశాలాంధ్ర-చీపురుపల్లి : మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆదివారం ఉదయం 10 గంటలకు చీపురుపల్లి జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ లో నూతనంగా మంజూరు అయిన పింఛన్లను, అవ్వతాతలకు, విడో పెన్షన్, జగన్ అన్న పెంచిన పింఛన్‌ను అందజేయనున్నట్టు నియోజకవర్గ నాయకులు తెలిపారు. నియోజకవర్గం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఎంపీపీ, జడ్పీటీసీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పీఏసీఎస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ లు, వార్డ్ మెంబెర్స్, సచివాలయం కన్వీనర్ లు, వాలంటీర్ లు, నాయకులు, వివిధ హెదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు అభిమానులకు పెన్షన్ దారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పెన్షనర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కోరారు.

విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల అంగన్వాడి సెంటరులో సఖి గ్రూప్ మీటింగ్ నిర్వహించి 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల బాలికలకు ఆరోగ్యం, పోషకాహారం, మహిళ సంరక్షణ గురించి విద్యార్థినులకు సచివాలయ ఏఎన్ఎం స్వప్న కుమారి,మహిళా పోలీస్ లక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రక్తహీనత గుర్తించుట కొరకు పరీక్షలు నిర్వహించి విద్యార్థినులకు ఐరన్ మాత్రలను పంపిణీ చేయడం జరిగింది.అలాగే నెలసరి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,శుభ్రత గురించి విద్యార్థినులకు తెలియజేయడం జరిగింది .బాల్య వివాహాలపై అవగాహన కల్పించి,బాల్య వివాహాలు చేసుకోవడం వలన జరిగే అనర్థాలు,నష్టాలు గురించి విపులంగా ఏఎన్ఎం స్వప్న కుమారి విద్యార్థినులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు లేపాక్షి,జ్యోతి,చిట్టితల్లి,ఆశా కార్యకర్తలు శాంతి,వసంత,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ టి యు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్‌టియు) క్యాలెండర్, డైరీ శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే జోగారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే జోగారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు అదే విధంగా జిల్లాలో ఉండే ఉపాధ్యాయులతో పాటు జిల్లా వాసులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చెప్పాడ సూరిబాబు, రాష్ట్ర కౌన్సిలర్ వి గోవిందరావు, జిల్లా కార్యదర్శులు పి గణేష్, డి మహేష్, బి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలు జరుపుకోవాలి : పట్టణ ఎస్ఐ ఫక్రుద్దీన్



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణ ప్రజలునూతన సంవత్సరం వేడుకలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవాలని పట్టణ ఎస్ఐ ఫక్రుద్దీన్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనూతన సంవత్సర వేడుకలు బహిరంగంగా రోడ్లమీద ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా జరుపుకోరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ట్రాఫిక్ అంతరాయం కలిగించడం నడిరోడ్ల మీద వాహనాలతో ఫీట్లు చేయడం అతివేగంగా అజాగ్రత్తగా బైకులు, వాహనాలు నడపడం వంటి చర్యలు చేసినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొనబడతాయన్నారు. పోలీసు వారి అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టం పెట్టి అధిక శబ్దాలతో పబ్లిక్ ప్రదేశాలలో ఇబ్బంది కలిగించరాదన్నారు. పోలీసు వారు ప్రత్యేక విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ప్రజలందరూ వారికి విధిగా సహకరించాలన్నారు.

వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: రాష్ట్రంలో ప్రతీ బాలికకు చదువు, ఆరోగ్యంతో పాటు భద్రత అవసరమని, వీటితోపాటు వసతిగృ హాల్లో బాలికలకు మంచి విద్యతోపాటు మౌలిక సదుపాయాలు మెరుగు పరచాల్సిన అవసరం ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు తెలిపారు. డా. బీ.ఆర్. అంబేడ్కర్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల,జిల్లా బాలల సంక్షేమ సమితి వారితో కలిసి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యా విధానము, మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఇటీవల కాలంలో సిబ్బంది పై వచ్చిన ఆరోపణలపై రెండురోజుల్లో పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ప్రిన్సిపల్ కి ఆదేశాలు జారీ చేశారు. విద్యను అభ్యసిస్తున్న బాలికలుకు ఏరకంగా అయినా ఇబ్బందులకు గురిచేస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జీ. హిమ భిందు, సభ్యులు సుధారాణి పట్నాయక్, భవాని, ప్రిన్సిపల్ కే.ఉషారాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఉప విద్యాశాఖాధికారి తాటిగూడ పాఠశాలను సందర్శన

విశాలాంధ్ర-గరివిడి : జిల్లా ఉప విద్యా శాఖాది కారి కె. వాసుదేవరావు తాటిగూడ ఉన్నత పాఠ శాలను సందర్శించి 10 వ తరగతి విద్యార్థు లకు సూచనలు సలహాలు,10/10 మార్కులు సాధించుటకు అనుసరించాల్సిన ప్రణాళికలు తెలియజేసి, పాఠశాల నిర్వహణ పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేసారు.

విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా టేబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర- డెంకాడ: మండలం లోని కె.జి.బి.వి పాఠశాలో విద్యార్థులకు జగనన్న ఉచిత టాబ్ లను నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న దేంకాడ మండల పరిషత్ అధ్యక్షులు బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపిపి. పిన్నింటి తమ్మినాయుడు, సర్పంచులు, ఎం.పి.టి.సి.లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాలిబూడిదైన వరికుప్పలు

విశాలాంధ్ర -తెర్లాం: మండలంలో ఉద్దవోలులో కోటిపల్లి ఎర్రగురువులు వరికుప్పలు ప్రమాద వసాత్తు కాలిపోయింది.. ఈ విషయం తెర్లాం ఎస్ఐ రమేష్ నాయుడు కు తెలియజేయగా ఘటన స్థలానికి వచ్చి కాలిన వరి కుప్పలు ఎస్ఐ. రమేష్ నాయుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి విజయ ప్రసాద్ హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరావు, మహిళా కానిస్టేబుల్ శిరీష పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

విశాలాంధ్ర-వేపాడ: గృహ నిర్మాణాలను లబ్దిదారులు పనులు వేగవంతం చేయడంతో పాటు త్వరితగతను పూర్తిచేయాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని జాకేరు సచివాలయ పరిధిలో కరకవలస, జాకీరు గ్రామాలలో శనివారం హౌసింగ్ డే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు బుద్ధ చిన్నమ్మలు, కరకవలస ఉపసర్పంచ్ దుల్ల అప్పన్నల సారధ్యంలో గ్రామసభలు నిర్వహించి మాట్లాడుతూ గృహాలబ్దిదారులు నిర్మాణాలను త్వరితగతను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ ఏ.ఈ గంట అప్పలనాయుడు తహశీల్దారు ఎస్.కృష్ణంరాజు, ఏపీఎం శ్రీనివాసరావు,ఏపీఓ సన్యాసినాయుడు, ఈఓపీఆర్డి సూర్యనారాయణ, లబ్దిదారులు పాల్గొన్నారు.

కొండ్రాజుపాలెంలో 'ఇదేమి కర్మ రాష్ట్రానికి ...

విశాలాంధ్ర-భోగాపురం: కొండ్రాజుపాలెం పంచాయతీలో శనివారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పతివాడ నారాయణస్వామి నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ప్రజలకు వివరిస్తూ చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ బస్సు చార్జీలు సామాన్య ప్రజలకు మోయలేని భారంగా మారాయన్నారు. కార్యక్రమంలో భోగాపురం మండల సీనియర్ నాయకులు, కోరాడ తాతారావు, భోగాపురం క్లస్టర్ ఇంఛార్జి పిడుగు తోటరావు,పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి కర్రోతు రాజు, మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి ఎల్లాజి, ముంజేరు ఎంపీటీసీ పిడుగు వెంకటసత్యం, ముంజేరు టిడిపి యువ నాయకులు పిడుగు చందు ,దారపురెడ్డి మధు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీ నాయన కు సన్మానం

విశాలాంధ్ర-బొబ్బిలి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బొబ్బిలి నియోజకవర్గానికి సంబంధించి మాజీ మంత్రి ఆర్.వి.ఎస్.కె.రంగారావు, మాజీ శాసన సభ్యులు తెంటు.లక్షుంనాయుడు, టీడీపీ ఇంచార్జ్ ఆర్.వి.ఎస్. కె.కె.రంగారావు(బేబినాయన) ప్రతిపాదించిన రామభద్రపురం మండలానికి చెందిన చింతల.రామకృష్ణని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధ్యక్షులు ఆదేశాలు జారీచేయడంతో శనివారం చింతల.రామకృష్ణ చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. బొబ్బిలి కోటలోకి రామభద్రపురం మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతోవచ్చి బేబినాయన ని మర్యాదపూర్వకంగా కలసి దుస్సాలువతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు.

జగన్ పాలనలో విశ్వసనీయత ఉంది

ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో గతంలో ఎన్నడూ చూడని పాలనను ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి అందజేస్తున్నారని, ఆయన పాలనలో విశ్వసనీయత ఉందని ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. శనివారం 147 వరోజు గడపగడపకూ కార్యక్రమం అలమండలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు రాజకీయాలకు అతీతంగా ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని కోరారు. జగన్ పాలన పట్ల ప్రతీ ఇంటినుంచి మంచి స్పందన రావడంతో ఎమ్మెల్యే సంతోషించారు. రానున్న కాలంలో జగన్ మోహనరెడ్డి ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి గొర్లె సరయు, ఎంపిపి ఎన్.అరుణ, మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్, గ్రామ పెద్దలు కె.సూరి బాబురాజు, వైస్ఎంపిపి గేదల వెంకటరావు, గ్రామ సర్పంచ్ కోట పాపమ్మ, ఉప సర్పంచ్ లగుడు దేముడు ఎస్ఐ జి. వీరబాబు, హెచ్‌సి ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పి.వి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

విశాలాంధ్ర క్యాలెండరును ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: విశాలాంధ్ర 2023 పార్వతీపురం మన్యం జిల్లా కాలెండరును జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం ఆవిష్కరణ చేశారు.కలక్టర్ ఛాంబర్లో జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు డిపిఆర్ఓ రమేష్, విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ మంతిని రమేష్, పార్వతీపురం రిపోర్టర్లు శంకర రావు, అనంత్ రామ్, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావుకు అందజేయగా ఆయన విశాలాంధ్ర కాలెండరును చూసి అభినందించారు. జిల్లాల్లో విశాలాంధ్ర పత్రిక వార్తలు అందరినీ ప్రభావితం చేస్తున్నాయని కొనియాడారు. పేదల పక్షాన, ప్రజలసమస్యల పట్ల విశాలాంధ్ర పత్రిక చేస్తున్న కృషి గొప్పదని ఆయన తెలిపారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పాలకొండ: సుదీర్ఘమైన చరిత్ర కలిగిన తెలుగు జాతీయ దిన పత్రిక విశాలాంధ్ర 2023 క్యాలెండర్‌ను స్థానిక సబ్‌కలెక్టర్ నురూల్ కమర్ శనివారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం నింతరం పేద ప్రజల పక్షాన పోరాటం చేయాలని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి అవసరమన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సీసీ నందమూరి రాంబాబు, పాలకొండ, సీతంపేట, భామిని విశాలాంధ్ర విలేకరులు కాంతారావు, వెంకటేష్, సుగ్రీవులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు లో రైతులకు భారం తగ్గించాలి

విశాలాంధ్ర-భామిని: మండల రైతాంగానికి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు లో అదనపు భారం తగ్గించి స్థానికంగా అమ్మకాలకు అవకాశం కల్పించాలని సబ్ కలెక్టర్ నురూల్ కౌముర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు భామిని మండల రైతాంగానికి ధాన్యం అమ్మకాలను స్థానిక రైస్ మిల్లరలలో అవకాశం కల్పించాలని వై.సి పి కన్వీనర్ తోట సింహాచలం శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయం కలసి మండల రైతాంగ, మిల్లర్ల సమస్యలను విన్నవించారు. జిల్లా ఇతర ప్రాంతాల కు రైతులు అమ్మకాలు చేపట్టిన ధాన్యం అమ్మకాల చేసి బయట మిల్లర్ల ప్రాంతాలు దూరం కావడంతో అదనపు భారం తో ఆందోళన చెందుతున్నారని కావున స్థానికంగా 1/3 బ్యాంక్ గ్యారంటీ తో కొనుగోళ్లు పూర్తి చేసిన స్థానిక మిల్లర్లకు, 1/4బ్యాంక్ గ్యారంటీ కల్పించి, ట్రక్ బుకింగ్ కల్పించాలని కోరారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఈ. కే.వై .సి చేసుకున్న రైతుల వద్ద కొనుగోళ్లు చేపడతున్నాము,రైతుల ఎటువంటి ఆటంకాలు లేకుండా చూస్తాం భామిని రైతుల సమస్యల ను పరిగణలోకి తీసుకుని తగు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొనగడ్డి ధర్మారావు, టి అన్నజీ, కొవ్వాడ చిరంజీవులు, మజ్జి మోహనరావు, ప్రసాద్, పీరపాక శ్రీనివాసరావు, గేదెల మోహనరావు తదితరులు ఉన్నారు.

జిల్లా సర్వతోముఖాభివృద్దే ధ్యేయం

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: జిల్లా సర్వతోముఖాభివృద్దే ధ్యేయమని, ఇందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అన్ని రంగాల్లో సర్వతో ముఖాభివృద్ధి చెందాలని ఆ మేరకు జిల్లా ఆవిర్భావ దినోత్సవం నుండి పక్క ప్రణాళికలతో అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఏర్పడినప్పటి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం పూర్తిస్థాయిలో పనిచేయుటకు చర్యలు చేపట్టామని, జిల్లాలో మిగిలిన అన్ని కార్యాలయాలు కూడా ఏర్పాటుచేసి పరిపాలన ప్రారంభించామని పేర్కొన్నారు. పాచిపెంట మండలంలో పారిశ్రామికవాడకు రెండు వేల ఎకరాలు గుర్తించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జాతీయ రహదారి 130 సిడి జిల్లా గుండా 31 కిలోమీటర్ల మేర వెళుతుందని 2023 ఫిబ్రవరి నాటికి పనులు పూర్తి కాగలవన్నారు. రహదారి మొత్తం పనులు 2024 జనవరి నాటికి పూర్తి కానుందని ఆయన చెప్పారు. జాతీయ రహదారి-అరకు-పాడేరు- పార్వతీపురం మన్యం జిల్లా-శ్రీకాకుళం జిల్లా గుండా వెళ్తున్న జాతీయ రహదారి 16తో అనుసంధానం చేయడం వలన ఈ ప్రాంతం పర్యాటకంగా వినూత్న అవకాశాలకు, అభివృద్ధికి నిలయంగా మారుతుందని చెప్పారు.జనవరి 26వ తేదీలోగా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు రూ.49.26 కోట్లతో ప్రారంభం అవుతాయన్నారు. దీంతోపాటు రూ.18 కోట్లతో మదర్ చైల్డ్ హెల్త్ కేర్ కేంద్రం ప్రత్యేకంగా రానుందని ఇందులో 100 పడకలు ఉంటాయని చెప్పారు.

డా॥ నగేష్ రెడ్డి కి ఎన్టీఆర్ స్మారక పురస్కారం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: డాక్టర్ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ అనుబంధ సంస్థ విశాఖరత్న కళా పరిషత్ సహకారంతో డాక్టర్ నందమూరి తారక రామారావు నాటక ఉత్సవాలు కమిటీ ఆధ్వర్యంలో విశాఖ జిల్లాపౌర గ్రంథాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కళా భూషణ పిపి. భాస్కరరావు యన్.టి.ఆర్ శత జయంతి ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ రంగాల్లో పలువురు చేసిన సేవలు కు పురస్కరించుకునే కార్యక్రమంలో భాగంగా నేత్ర వైద్యరంగంలో విశిష్ట సేవలకు గాను యన్.టి.ఆర్ స్మారక పురస్కారాన్ని నేత్ర వైద్య అధికారి డా.నగేష్ రెడ్డికి అందచేశారు.ఈ సందర్భంగా శాలువతో సన్మానం చేసి. జ్ఞాపిక,ప్రశంశాపత్రం అందచేశారు.గిరిజన లోతట్టు ప్రాంతాల లో అనేక నేత్ర వైద్య శిభిరం లు నిర్వహించి ఎందరో అభాగ్యులకు చూపును మెరుగు పరిచేందుకు తోడ్పాటు చేశారు.ఇతనికి గతంలో జిల్లా కలెక్టర్, విజయనగరం మరియు తూర్పు గోదావరి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, తూర్పు గోదావరి, ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ, రంపచోడవరం చేతుల మీదుగా చేస్తున్న సేవలను గుర్తిస్తూ ప్రశంసా పత్రాలను పొందారు. ఇటీవల పార్వతీపురం లో స్వచ్ఛంద సంస్థలు ఇతను చేస్తున్న సేవలకు గుర్తింపుగా జ్ఞాపిక, దుస్సాలువతో ఘనంగా సత్కరించారు.

ఏపీటిఎఫ్ నేత చిన్నం నాయుడు మాస్టారు మృతి



విశాలాంధ్ర-సీతానగరం: ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పదవీ విరమణ వరకు ఉపాధ్యాయునిగా, ఏపిటిఎఫ్ సంఘ భాధ్యునిగా విశేషసేవలు అందించిన ఉదయాన చిన్నంనాయుడు(62) మాస్టారు శనివారం వేకువ జామున గుండెపోటుతో మృతి చెందారు.అందరి శ్రేయోభిలాషిగా అందరి కష్టసుఖాల్లో ఎల్లపుడు అందుబాటులో ఉండి,సేవలుఅందించే మాస్టారూ మృతి సంఘానికి తీరని లోటని ఉపాధ్యాయ సంఘాలు నేతలు కొనియాడారు. ఆయన ఆత్మకుశాంతి కలగాలని కోరుతూ పార్థివదేహంవద్ద వారంతా పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, జిల్లా ఏ పి టి ఎఫ్

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా ప్రజలం దరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2023 నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ సుఖ శాంతులు కలుగజేయాలని ఆకాంక్షించారు. ప్రతీ ఒక్కరూ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, విద్యాపరంగా అభివృద్ధి సాధించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలద్వారా సహాయం పొందుతున్న వర్గాలు వాటిని వినియోగించుకుని ఆర్థిక అభ్యున్నతి సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి నూతన సంవత్సరం మరో మైలురాయి కావాలని, నూతన సంవత్సరంలో అన్నిరంగాల్లో అభివృద్ధికి అంతా సహకారాన్ని అందించాలని కోరారు. అందరి సహకారంతో మన్యం జిల్లా అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని చెప్పారు.

గిరిజన ప్రాంతాల్లో శిశుమరణాలు భాదకరం: భూదేవి

విశాలాంధ్ర-సీతంపేట: గిరిజన ప్రాంతాల్లో శిశు మరణాలు తరుచుగా సంభవిస్తుండటం ఆందోళన కలిగే విషయమని నారీశక్తి అవార్డు గ్రహీత, టిడిపి నాయకురాలు పడాల భూదేవి ఆవేదన వ్యక్తం చేశారు. మండలం లోని మర్రిపాడు పంచాయతీ కొత్తగూడ లో టిడిపి నాయకుడు సవర మంగయ్య కుమారుడు గణేష్ కు రెండునెలల క్రిందట జన్మించిన కుమారుడు శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకురాలు భూదేవి పరామర్శించారు. కొడుకు పుట్టాడనే సంతోషం రెండు నెలలకే పరిమితం కావడం జీర్ణించుకోలేక పోతున్న ఆ కుటుంబాన్ని ఓదార్చారు.

ఉపాధి అక్రమాలపై ప్రజా వేదిక

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో చేపట్టినటువంటి పలు అభివృద్ధి పనులపై 53 పంచాయతీల్లో జరిగినటువంటి అభివృద్ధి పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ బృందం తనిఖీలు నిర్వహించగా చాలా చోట్ల అభివృద్ధి పనుల్లో వ్యత్యాసాలు, పనులు జరిగిన చోట పూర్తిస్థాయిలో వాటికి సంబంధించి వివరాలుతో బోర్డులు పెట్టకపోవడం, గ్రామాల్లో ఇరువైపుల నాటినటువంటి చెట్లు పూర్తిగా లేని సందర్భాలు అనేకంగా ఉన్నట్లు గుర్తించినట్లు ప్రజావేదికలో సిబ్బంది దుమపిడి రామచంద్ర రావు దృష్టికి తీసుకురాగా పిడి ఆగ్రహం వ్యక్తం చేస్తూ వీటిని అభివృద్ధి చేయవలసిన సిబ్బంది విధి నిర్వహణలో ఆలసత్వం వహించడం వల్ల ఇటువంటి తప్పిదాలు జరుగుతున్నాయని అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రిపోర్ట్ అనంతరం రికవరీలు చేపడతామని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో చేపట్టిన చెరువులు రహదారులు అభివృద్ధి పనుల్లో ఎటువంటి అక్రమాలు ఉన్న ఎం బుక్ రికార్డింగ్‌లలో వ్యత్యాసాలు ఉన్న ప్రభుత్వం ద్వారా రికవరీ చేసి అటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, ఉపాధి హామీ ఏపీ డి శ్రీహరిరావు, ఏపీవోలు సాగర్, బాబురావు సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి 228 నూతన పెన్షన్లు మంజూరు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపాలిటీలోని 30 వార్డులకు సంబంధించి 15 సచివాలయాల పరిధిలో అర్హులైన లబ్దిదారులకు 228 సామాజిక పింఛన్లు ప్రభుత్వ మంజూరు చేసిందని మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు తెలిపారు.నూతనంగా మంజూరైన పింఛన్లను స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి,ఇందుపూరి గున్నేశ్వరరావు,పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా ఆదివారం అందజే యడం జరుగుతుందని కావున పింఛన్లు మంజూరైన లబ్దిదారులందరూ ఉదయం 9గంటలకు మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవాలని కోరారు.

COURT NOTICE

In the Honourable Court of the Junior Civil Judge cum Addl. Judl. Magistrate of First Class at Bobbili

OS 214/2019

Between

Gunupuru Yellam Naidu .... Plaintiff

And

Reddi Durga & 2 others ... Defendants:

To,

1. Reddi Durga W/o late Sanyasi Naidu, aged 45 years, Krishnarayapuram Village, Seethanagaram Mandal, Parvathipuram Manyam District.
2. Reddi Ravi S/o late Sanyasi Naidu, aged 45 year-rest do-
3. Reddi Ravi S/o late Sanyasi Naidu, aged 45 year, -rest do-

The plaintiff filed this suit for decree and Judgment basing on the suit pronote dt. 20-08-2017 executed by the husband of D1 and father of D2 & D3 infavour of the plaintiff against the estate of the deceased Sanyasi Naidu in the hands of D1 to D3. The above case posted to 03-01-2023 for your appearance. Hence you are hereby directed to appear either personally or through your Advocate on that day before the above court and if fails to appear on or before 10.30A.M on 03-01-2023, the matter will be proceeded in your absence.

(By order of the above Court)

G.Lakshmu Naidu,
Advocate, Bobbili,
Ph: 9398073770

చంద్రబాబు కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని వైసిపి : జగదీష్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు వస్తున్న ప్రజల ఆదరణ చూసి వైసిపి ప్రభుత్వం వార్వలేక పోతుందని మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు అన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో చిరంజీవులు మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని ముఖ్యంగా వైసిపి ప్రభుత్వంపై బాగా విసిగిపోయారన్నారు. రాష్ట్రంలో కనీస అభివృద్ధి కూడా జరగలేదని ఎల్లప్పుడూ చట్ట వ్యతిరేక ప్రజా వ్యతిరేక రాజ్యాంగ వ్యతిరేక పాలనే జరుగుతుందని ప్రజారంజకమైన పాలన జరగడంలేదని ప్రజలు ఇప్పటికే గ్రహించారన్నారు. ఇదంతా చంద్రబాబు పర్యటనలో సభలో ప్రజలకు వివరిస్తున్నారని కోపంతో వైసీపీ ప్రభుత్వం ఓర్వలేకపోతుందన్నారు. అదేవిధంగా ఇప్పటికీ మంత్రులు విశాఖ పట్నం రాజధాని గానే ప్రకటన చేసి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం పరిపాలనపై దృష్టి సారించి అభివృద్ధికి కంకణం కట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు నారుకు పార్లమెంటరీ రైతు విభాగం అధ్యక్షులు వెంకట నాయుడు, పట్టణ మండల పార్టీ మాజీ అధ్యక్షులు కోల వెంకట్రావు, గొంగాడ రామ్మూర్తి , పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గర్వ ఉదయభాను, అరకు పార్లమెంటరీ తెలుగు యువత ప్రతినిధి ఉపాధ్యక్షులు కే ప్రదీప్, జాగాన రవిశంకర్ వెంకంపేట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు జాగాన ధనంజయరావు, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ భాస్కరరావు, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మరిసర్ల కార్తీక్, 16 వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ : సిడిపిఓ సుగణ

విశాలాంధ్ర-సాలూరు రూరల్: సాలూరు రూరల్ ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయినట్లు రూరల్ సిడిపిఓ సి.హెచ్.సుగుణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోస్టుల నియామకం కోసం రోస్టర్ ప్రాతిపదికతో పాటు ఐటిడిఏ,నాన్ ఐటిడిఏ అను రెండు విభాగాలుగా నోటిఫికేషన్ జారీ చేశారు.నాన్ ఐటిడిఏ పరిధిలో నెలిపర్తి గ్రామంలోని రెండవ అంగన్వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న హెల్పర్ పోస్టు నిమిత్తం నోటిఫికేషన్ జారీచేశారు.రోస్టర్ ప్రకారం పై పోస్ట్ ఓసి లకు కేటాయించినట్లు ఆమె పేర్కొన్నారు.ఐటిడిఏ పరిధిలో కొదమ పంచాయతీలో ఉన్న పొయిమల,నెలిపర్తి పంచాయతీ పరిధిలో ఉన్న వంగరగుడ్డి వలస గ్రామాల్లో మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టులు యస్టీ అభ్యర్థులకు కేటాయించడం జరిగిందన్నారు.తోణాం పంచాయతీ మెట్టవలస,కొట్టుపరువు పంచాయతీ బూర్జి గ్రామాల్లో ఆయా పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఐటిడిఏ పరిధిలో ఉన్న నాలుగు ఉద్యోగాలు భర్తీకి అర్హత ఉన్న యస్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తామని ఆమె తెలిపారు.పై పోస్టులకు ధరఖాస్తు చేయదలచినవారు జనవరి 6 వతేదీ లోగా సిడిపిఓ కార్యాలయానికి అందజెయ్యాలన్నారు.అభ్యర్థులు ధరఖాస్తుతో పాటు వారి కుల,నివాస పత్రాలను జతపరచడంతో పాటు విధిగా గజిటెడ్ అధికారి సంతకం చేయించాలన్నారు. ధరఖాస్తు దారులు ఖచ్చితంగా10 వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు.

గ్రామ సభల్లో సంక్షేమం గురించే కాదు..అభివృద్ధి గురించి చర్చించండి

లోక్‌సత్తా జిల్లా కార్యదర్శి ప్రసాద్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జనవరి రెండో తారీకు నుంచి జరగబోవు గ్రామ సభల్లో ఒక సంక్షేమ పథకాల గురించే కాకుండా అభివృద్ధి గురించి, నిధులు, విధులు గురించి చర్చ జరపాలని లోక్సత్తా పార్టీ జిల్లా కార్యదర్శి కాంద్రేగుల ప్రసాద్ అన్నారు. భవానినగర్ గ్రామంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామ సభలోను పంచాయతీలో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చ జరపాలన్న పంచాయతీరాజ్ కమిషనర్ విడుదల చేసిన ఆదేశాలను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామసభలపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా గ్రామ సభలు జరగాలని ఆయన కోరారు. గ్రామసభల్లో సంక్షేమం గురించే కాదు

అన్నదాన కార్యక్రమానికి వితరణ

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: జమ్ము గ్రామంలో శ్రీ వెంకయ్య స్వామి ఆలయంలో ప్రతి శనివారం జరిగే అన్నదాన కార్యక్రమానికి జిల్లా వైఎస్ఆర్ పార్టీ నాయకులు పిళ్ళా విజయ్ కుమార్, వినాయకమ్మ దంపతులు శనివారం స్టీల్ బల్లలు కుర్చీలు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన కీర్తిశేషులు పిళ్ళా అప్పలస్వామి నాయుడు, సరస్వతి దేవిలి దంపతుల జ్ఞాపకార్థం స్టీల్ టేబుల్స్, కుర్చీలను వితరణగా అందజేసినట్లు తెలిపారు. కీర్తిశేషులైన తన తల్లిదండ్రులు జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ప్రతి ఏడాది వితరణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వైయస్సార్ పార్టీ యువజన నాయకులు అవనాపు విజయ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు అభినందనలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాడు అప్పారావు,దుక్క లక్ష్మి, యాత కార్పొరేషన్ డైరెక్టర్ గుంప అప్పలరాజు తూర్పు కాపు యువసేన నాయకులు రౌతు శ్రీనివాసరావు (చంటి), దత్తి స్వామి నాయుడు, వెంకట్రావు, పిల్ల విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జాకీరులో తీరనున్న తాగునీటి కష్టాలు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని జాకేరు గ్రామంలో ఏట్టకేలకు త్రాగునీటి కష్టాలు తీరనున్నాయి. జలజీవన్ మిషన్లో భాగంగా ఇంటింటి కోలాయిలకు పనులు ప్రారంభించి శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన యాతపేట, ఎద్దవీధి కాలనీలకు కొన్నిరోజులనుండి ఉన్న తాగునీటి కష్టాలు తీరగా శనివారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ బుద్ద చిన్నమ్ములు,గ్రామ పెద్ద అప్పలనాయుడుల చొరవతో 15వ ఆర్థిక సంఘ నిధుల నుండి నిధులను కేటాయించి గ్రామంలోని యాతపేట,పెద్దవీధికి ఇంటింటి కోళాయిలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తాగునీటి కష్టాలు తీరనుండడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడకక్కడే మృతి..

విశాలాంధ్ర-రేగిడి : మండలంలోని పాలకొండ-రాజాం ప్రధాన రహదారి బూరాడ గ్రామ సమీపంలో పెద్ద శిర్లాం గ్రామానికి చెందిన సంచాన విష్ణుమూర్తి (40) ద్విచక్ర వాహనం తో రాజాం నుంచి తిరిగి వస్తుండగా శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని సంఘటనలో పంట పొలాల్లోకి వాహనంతో పడి అక్కడకక్కడే మృతి చెందారు..పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు విష్ణుమూర్తి గ్రామంలో సప్లయర్ పనులతో పాటు థిస్ ఆపరేటర్ గా పని చేస్తున్నారు.. రాజాంలో అన్ని పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంతో వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్రవాహంతో పంట పొలాల్లో తుళ్ళిపడి అక్కడకక్కడే మృతి చెందారు... స్థానికులు రేగిడి పోలీసులకు సమాచారం అందించారు... ఎస్సై ఈ. శ్రీనివాసరావు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లారు... ప్రమాదానికి కారణం స్థానికులను అడిగి తెలుసుకున్నారు.. మృతుడు విష్ణుమూర్తి జేబులో ఉన్న ఆధారాలు ప్రకారము పెద్ద శిర్లాం గ్రామానికి మృతుడు భార్య అప్పలనారాయణమ్మ, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.. మృతుడు భార్య అప్పలనారాయణమ్మ ఫిర్యాదు మేరకు పంచినామా చేసి , పోస్టుమార్టం కోసం రాజాం ఏరియా ఆసుపత్రికి తరలించారు... కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఈ. శ్రీనివాసరావు తెలిపారు..కుటుంబ యజమాని మృత్యువాత తో తన కుటుంబం వీధిన పడిందని మృతుడు విష్ణుమూర్తి భార్య అప్పలనారాయణమ్మ రోదించారు... సప్లయర్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఇలా అర్ధాంతరంగా మృత్యువాత పడటంతో ఇద్దరు పిల్లలతో ఎలా బ్రతికేదని రోదన మిన్నంటాయి... ప్రభుత్వ పరంగా అధికారులు ఆదుకోవాలని కోరారు...

ఆర్టీసీ ఉద్యోగులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక ఆర్ టి సి డిపోలో శనివారం ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు జిల్లా ప్రజా రవాణా అధికారి టీవీఎస్ సుధాకర్ఆధ్వర్యంలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ సిబ్బంది పలువురికి బి పి షుగరు మొదలగు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ ఆరోగ్య సమస్యలపై పలువురి సందేహాలను నివృత్తి చేస్తూ నివారణ సూచనలు చేశారు. ప్రధానంగా రవాణా సంస్థ లో ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి వృత్తి రీత్యా తరచుగా వెళ్ళే సిబ్బంది కి గ్యాస్ట్రిక్ సమస్యలు, డీహైడ్రేషన్, చర్మ వ్యాధులు, వెన్ను, కీళ్ల నొప్పుల , కంటి చూపు మొదలగు సమస్యలు రాకుండా ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో వివరిం చారు. అదేవిధంగా విశ్రాంతి సమయంలో సరిపడా నిద్ర చాలా అవసరమని , నీరు ఎక్కువగా తీసుకోవాలని , కార్యక్రమంలో డిఎమ్ఈ ఎన్ కె. దుర్గ, హెల్త్ సూపర్ వైసర్ పుష్ప, అసిస్టెంట్ మేనేజర్లు సుమిత్ర, రాము, వైద్య సిబ్బంది జయగౌడ్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి... పర్యావరణాన్ని పరిరక్షించండి..

విశాలాంధ్ర-తెర్లాం:మండలంలో శనివారం పెరుమాలి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి ఎస్ ఏ ఎన్ రాజు ,పంచాయతీ కార్యదర్శి బీ. వెంకటరావు అధ్వైర్యంలో గ్రామ పెద్దలు సమక్షంలో డా బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో హరిత రాయబారులు సహాయంతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు అని సర్పంచ్ ప్రతినిధి విశాలాంధ్ర విలేకర్ తో తెలిపారు.

సఖి గ్రూపుల్లో కొత్తగా పెళ్ళైన జంటలు

ప్రతి 4వ శనివారం ప్రత్యేకాధికారుల సమావేశం

సఖి సమావేశం లో కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: బాలికల, మహిళల ఆరోగ్యం, భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసిన సఖి గ్రూపులు మంచి ఫలితాలనిస్తున్నాయని, మరింత చురుగ్గా పనిచేసేలా శాఖల మధ్య సమన్వయం తో పని చేయాలనీ అధికారులకు కలెక్టర్ సూచించారు. కొత్తగా పెళ్ళైన జంటలతో ప్రత్యేకంగా గ్రూప్ లను ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఈ గ్రూప్ సభ్యులతో సమావేశాలు ఏర్పాటుచేసి గర్భందాల్చడం, బిడ్డలను కనడం పై ముందస్తు అవగహన కలిగించాలని తెలిపారు. గర్భం దాల్చిన నుండి ప్రతి నెల స్కానింగ్ చేయిస్తే బిడ్డకు అనారోగ్యమని, 9 నెలల్లో మూడు సార్లు మాత్రమే స్కానింగ్ జరపాలని, అవసరమైతే వైద్యులే సలహా ఇస్తారనే అంశాలను అర్థం అయ్యేలా తెలపలన్నారు. తల్లి పాల విశిష్టత, ఉత్తమ ఆహార పద్ధతులు, పౌష్టికాహారంపై సలహాలు వంటివి తెలియజేయాలన్నారు. నొప్పులను తట్టుకొని కనాలని, సిజారిన్ కు తొందరపడి వెళ్లకూడదని అందు వలన శాశ్వత ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అవగాహన కలిగించాలన్నారు. ఎర్లీ మేరేజెస్ ను ఆపాలని, 10 వ తరగతి పాస్ అయిన ప్రతి బాలిక ఇంటర్మీడియాట్ లో చేరాలని న్నారు. శనివారం కలెక్టర్ సూర్యకుమారి ఛాంబర్ నుండి టీం కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేకాధికారులతో మాట్లాడి సఖి సమావేశాల ఫీడ్ బ్యాక్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి 4 వ శనివారం మండల స్థాయి లో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యం లో సఖి సమావేశం జరగాలని, ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులంతా హాజరు కావాలని, అదే విధంగా ప్రజా ప్రతినిధులను, ప్రజలను కూడా ఆహ్వానించాలని తెలిపారు.

కౌన్సిల్ సమావేశంలో బడ్జెట్ ఆమోదం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక పురపాలక సంఘ సాధారణ సమావేశం శనివారం చైర్పర్సన్ బోను గౌరీశ్వరి అధ్యక్షతన, స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో 2022- 23 సంవత్సరం రివైజ్డ్ బడ్జెట్ తో పాటు 2023 -24 సంవత్సరం యొక్క బడ్జెట్ను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జె.రామప్ప నాయుడు, వివిధ విభాగాల అధికారులు వైస్ చైర్మన్లు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రౌండ్ ట్రూథింగ్ రీ సర్వే ప్రారంభం

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలం లోని లింగాపురం గ్రామంలో 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం'లో భాగంగా గ్రౌండ్ ట్రూథింగ్ రీ సర్వే వర్క్ ను ప్రారంభించారు. అదే విదంగా ఎఫ్ పీ ఓ ఎల్ ఆర్ (ఫీల్డ్ లెవెల్ ప్యూరిఫికేషన్ ఆఫ్ లాండ్ రికార్డ్స్) లో భాగంగా సర్వే టీమ్ ప్రతీ పొలమునకు వచ్చి అనుభవ దారుని పేరును రాసుకుని సదరు భూమి ఎలా దాఖలు పడినదో సంబంధిత డాక్యుమెంట్స్ చూపించ వలసిన దిగా కోరియున్నారు. దీనికి రైతులు యొక్క సహకారము ఉన్నట్లయితే స్పష్టమైన హద్దులను గుర్తించడం జరుగుతుందని తెలియజేసారు. సర్వేలో ప్రభుత్వ భూములను జారాయితీ భూములను స్పష్టమైన సరిహద్దులతో గుర్తించడం జరుగుతుంది అని వాటి విస్తీర్ణాలు సంబంధించి రైతులకి తెలియజేయడం జరుగుతుందని తాసిల్దార్ డీ.రాజేశ్వరావు తెలియజేశారు.

చోరీ కేసులో నిందితురాలు అరెస్టు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: బంగారు ఆభరణాలు చోరీ చేసిన ముందుకురాలను అరెస్టు చేసినట్లు విజయనగరం విజయనగరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ తిరుపతిలో తెలిపారు. రూరల్ సర్కిల్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను సిఐ వెల్లడించారు.మండల పరిధిలోని ముడిద్దాం గ్రామానికి చెందిన గంద్రెటి గాయత్రి కుటుంబ సభ్యులతో కలిసి నవంబర్ ఆరో తేదీన చీపురుపల్లి అత్తగారింటికి వెళ్ళింది. తిరిగి ఆమె విజయనగరం ఆటోలో వస్తుండగా ఆటో ఎక్కారు. విజయనగరం ఆర్టిసి కాంప్లెక్స్ దగ్గర ఆమె తన బ్యాగ్ ని చూసుకునేసరికి బ్యాగ్ జిప్ ఓపెన్ చేసి ఉంది..బ్యాగ్ లో ఉన్న ఏడు తులాల బంగారు ఆభరణాలు మాయమవడంతో బాధితురాలు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన రూరల్ పోలీసులు చెల్లూరు వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న మెంటాడ మండలం పిట్టాడ గ్రామానికి చెందిన గొర్లె మౌనిక ను అదుపులోకి తీసుకొని విచారించారు. ఆటోలో వస్తుండగా బంగారు ఆభరణాలను తానే చోరీ చేసినట్లు ఆమె విచారణలో ఒప్పుకుంది. ఆమె వద్ద నుంచి ఏడు తులాల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించారు. ఈ కేసును చేదించడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన రూరల్ ఎస్ ఐ గణేష్, ఏ ఎస్ ఐ త్రినాథ్ రావు, కానిస్టేబుల్ షఫీలను , జిల్లా ఎస్పీ ఎం. దీపిక ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసినట్లు సిఐ తెలిపారు.

విద్యార్థులు ట్యాబులను సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: విద్యార్థులు ట్యాబులను సద్వినియోగం చేసుకోవాలని గరుగుబిల్లి మండల విద్యాశాఖ అధికారి నకిరెడ్డి నాగభూషణ రావు అన్నారు శనివారం గరుగుబిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నకిరెడ్డి నాగభూషణం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సి సిహెచ్ శ్రీదేవి చేతులు మీదుగా సాంసంగ్ గెలాక్సీ ప్రభుత్వం సరాఫరా చేసిన ఉచిత ట్యాబ్స్ పంపిణీ చేసినారు . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రామలక్ష్మి సహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగభూషణరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా ట్యాబులను పంపిణీ చేస్తుందని పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక రంగాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ పథకాన్ని అమలు చేశారని తెలిపారు. విద్యార్థులు వీటిని వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు.

టీవీ మెకానిక్ ల డిమాండ్లను పరిష్కరించాలి



విశాలాంధ్ర-విజయనగరంటౌన్: టీవీ మెకానిక్ ల డిమాండ్లను పరిష్క రించాలని మెకానిక్ ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు రౌతు శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలోని ప్రదీప్ నగర్ తోటలో యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా టీవీ, ఎలక్ట్రానిక్ మెకానిక్ వృత్తితో జీవనం సాగించే వందలాది కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. వీరి అభ్యున్నతికి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తామన్నారు. అనంతరం యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షునిగా గోపాల్, అధ్యక్షునిగా రౌతు. శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా సూర్య, కార్యదర్శిగా సోమిరెడ్డి బాలాజీ, కోశాధికారి గా చంటి, సహాయ కార్యదర్శులు గా భాస్కర్, అనంద్, రాము, కార్యవర్గ సభ్యులుగా గోవింద్, రామ శంకర్, సత్యనారాయణ,కేశవ ,నరేష్ లు ఎంపిక అయినట్లు తెలిపారు.

సావిత్రి భాయి పులే జయంతి ఉత్సవాలకై నిర్ణయం

విశాలాంధ్ర-గరివిడి : గరివిడి మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సంఘసంస్కర్త అయిన సావిత్రి భాయి పులే జయంతి ఉత్సవాలు నిర్వహించడానికి పెద్దలు నిశ్చయించారు. అదే రోజు గౌరవనీయులు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చేతులు మీదుగా ఆమె విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గౌరవ విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ బెల్లాన చంద్రశేఖర్ గారు హాజరవుతారు. మండలం లో గల రాజకీయ ప్రముఖులు, అధికారులు, మహిళా ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరవుతారు. కార్యక్రమాన్ని కుమరాం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాయయిని గొర్లె పద్మావతి ఆధ్వర్యంలో లో మండలం లో గల మహిళా ఉపాధ్యాయిని లు అందరు నిర్వహిస్తున్నారు.

గుండె మార్పిడి బాధితునికి సిఎం సహాయనిధినుంచి రూ.10లక్షలు మంజూరు

విశాలాంధ్ర- జామి : మండలంలోని అలమండ గ్రామానికి చెందిన కాకర్లపూడి కృష్ణంరాజు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చెన్నైలో చికిత్స పొందారు. ఆయనకు గుండె మార్పిడి శస్త్ర చికిత్స జరిగింది, ఈమేరకు ఆయనకు స్థానిక నేతలు కె.సూరిబాబురాజు, వైస్ఎంపిపి గేదెల వెంకటరావు, గ్రామ నాయకులు లగుడు దేముడులు ఈవిషయాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వినతి మేరకు ముఖ్యమంత్రి సహాయనిధినుంచి రూ,10లక్షలు మంజూరయ్యాయి. ఈచెక్కును శనివారం అలమండలో కృష్ణంరాజు ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే అందజేసారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి గొర్లె సరయు, ఎంపిపి ఎస్.అరుణతోపాటు పలువురు పెద్దలు పాల్గొన్నారు.

ఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -పాలకొండ: స్థానిక ఎన్జీవో అసోసియేషన్ క్యాలెండర్‌ను సబ్‌కలెక్టర్ నూరల్ కమర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులతో మమేకమై ప్రజలు మెరుగైన సేవలు అందించే విధంగా ప్రతీ ఉద్యోగి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పరిపాలనాధికారి సావిత్రమ్మ, డీటీ బుచ్చిబాబు, ఎన్జీవో సంఘ గౌరవాధ్యక్షులు, పూర్వపు కమిషనర్ లిల్లీ పుష్పనాథం, పాలకొండ ఎన్జీవో సంఘ అధ్యక్షులు రంగాచారి, కార్యదర్శి ఈశ్వరరావు, వాసుదేవరావు, ఎన్జీవో సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

అర్హత గల ప్రతి కుటుంబానికి గడప వద్దకే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: అర్హత గల ప్రతి కుటుంబానికి గడప వద్దకే సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు శనివారం మండలంలోని డికే పట్నం సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బొడ్డవలస, టో%శీ%కీ గ్రామాల్లో నిర్వహించారు ప్రజలను నేరుగా వారి గడపల వద్దన కలుసుకుని వారు పొందిన సంక్షేమ పథకాలను తెలిపి, వారికి ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తూ సీఎం వైఎస్ జగన్ గారిని దీవించమని కోరుతూ ప్రజలందరి వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు తీసుకున్నారు కార్యక్రమానికి ముందుగా బొడ్డవలసా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి ఎంపీటీసీ సభ్యులు వాటక సత్యవతి, సర్పంచ్ సీదరపు సీతమ్మ, గ్రామ వైసీపీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు అందరూ కలిసి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అలానే ఆయా గ్రామాలలో గల సమస్యలను గుర్తించి వారిని పరిష్కరించేందుకు వెను వెంటనే చర్యలు తీసుకొని పరిష్కారానికి అధికారులకు ఆదేశాలను జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏఎంసి చైర్ పర్సన్ ఏం బాగ్యశ్రీ, బలగ రేవతమ్మ, వైస్ ఎంపీపీ సిద్ద జగన్నాధ రావు, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు బి రవి కుమార్, ఎస్ శ్రీరాములు, బి శ్రీరంజన్, వై వెంకటరమన, ఎస్ శ్రీరాములు నాయుడు, జీ శంకర్రావు, పి సూరిబాబు, కో ఆప్షన్ ఎంపీటీసీ షేక్ ఖరీం వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు అన్నివిధాలా శుభం కలగాలి

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం : వచ్చే ఏడాది జిల్లా ప్రజలకు అన్ని విధాలా శుభం కలగాలని, నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలంతా సంతోషంగా, ఆరోగ్యంగా వుండాలని ఆకాంక్షిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఏ.సూర్యకుమారి పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వచ్చే ఏడాది ప్రతి కుటుంబం మరింతగా ఆర్థికంగా వృద్ధి సాధించాలని, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అందరం కలసి సమిష్టి కృషిచేయాలని కోరారు. అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో నూతన ఏడాదిలో కొత్తకాంతులు ప్రసరించాలని నూతన సంవత్సరం శుభాకాంక్షల సందేశంలో పేర్కొన్నారు.

పొట్టేలు పందేలు పై దాడి : మూడు పోతులు స్వాధీనం, ఏడుగురిపై కేసు

విశాలాంధ్ర-వంగర : మండలంలోని పెదరాజుల గుమ్మడ గ్రామం వద్ద జరిగిన పొట్టేళ్ల పందేలు పై దాడి చేసి మూడు పందెం పోతులను పట్టుకొని,ఏడుగురిపై కేసు నమోదుచేసినట్లు ఎస్.ఐ బి.లోకేశ్వరరావు తెలియజేశారు. ఎస్.ఐ లోకేశ్వరరావు కథనం ప్రకారం వివరాలీవిధంగా ఉన్నాయి. శనివారంనాడుఉదయాన్నే రాజుల గుమ్మడ వద్దనువేలాది మంది జనాలు మధ్య నుపొట్టేళ్ల పందాలను ప్రారంభించారు. పొట్టేళ్ల పందాలు రాజుల గుమ్మడ వద్దను జరుగునున్నా యన్న ముందు సమాచారంతో,ఎస్.ఐ లోకే శ్వరరావు,పోలీస్ సిబ్బంది బే డ్రెస్ ల్లో రాజుల గుమ్మడ చేరుకొన్నారు.పంది గాల్లో కలిసిపోయారు. వీరిని ఆపందానికి వచ్చిన వారు ఎవ్వరూ గుర్తించలేకపోయారు.పొట్టేళ్ల పందాలను మొదలుపెట్టారు. పొట్టేళ్లు రెండు కొట్టుకొంటున్నాయి. ఒండు గొత్తె పోతులు ఏడుకిల్లలు కొట్టుకొంటున్న తరుణంలో పోలీసు లు రంగ ప్రవేశం చేశారు.పోలీసులు రంగ ప్రవేశం ను చూసి న పందెగాళ్ళు పరుగులు తీశారు.గొత్తె పోతులకు సంబంధించిన ఏడు గురు పోలీసు లకుపట్టు బడ్డారు. పట్టు బడ్డ తిర్లలంగి సుధ,గొర్లె దాలినాయుడు,కిమిడి బుజంగ రావు,దండేలచంద్రశేఖర్, అల్లేన బుజ్జి,మిర్యా లసింహాచలం,గుంట్రెడ్డి శ్రీరామమూర్తిలున్నారు. వీరి పై కేసు నమోదు చేసి,మూడు పొట్టేళ్ళ ను స్వాధీనం చేసుకున్నారు.ఈ మూడు పందెం గొర్రెలను కోర్టు లో హాజరు పర్చి,అనం తరం పొట్టేళ్ళ కు వేలంవేయనున్నారు.

మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించండి

- ఎమ్మెల్సీ రఘురాజుకి వినతిపత్రం సమర్పించిన 108 ఉద్యోగులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎన్నో ఇబ్బందులు పడుతూ విధి నిర్వహణ చేస్తున్న 108 వాహన ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజుకు 108 వాహన ఉద్యోగులు శనివారం వినతిపత్రం అందించారు. బొడ్డవరలోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్సీని 108 వాహన ఉద్యోగులు కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం 108 ఉద్యోగులు మాట్లాడుతూ జీతాల పెంపు హామీలో భాగంగా తమను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని, సకాలంలో జీతాలు వచ్చేలా చూడాలనీ, పనికి తగిన వేతనం అందించాలని, అకారణంగా విధుల నుంచి తొలగించిన వారిని వెంటనే విదుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాల యాన్యువల్ డే వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ పట్టణంలోనున్న నారాయణ పైడితల్లి భవన్, నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలు సంయుక్తంగా యాన్యువల్ డే మరియు 2023 నూతన సంవత్సర వేడుకలను స్థానిక మెట్రో కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీజీఎం హనుమంతరావు, ఏజీఎం శివరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత సంవత్సరంలో చేదు జ్ఞాపకాలను విడిచిపెడుతూ కొత్త సంవత్సరంలో తీపి ఆలోచనలను ఆచరణలో పెడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముందుకి వెళ్లాలన్నారు. నారాయణ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సాధించిన విజయాలను విద్యార్థులకు తెలియజేశారు. రానున్న కాలంలో విద్యార్థులంతా విద్య దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల ప్రదర్శనలతో అందరిని అలరింప చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జీవన్, విజయ్ సాగర్, హై స్కూల్ కోఆర్డినేటర్ రాజేష్, ప్రైమరీ కోఆర్డినేటర్ దమయంతి ,పైడితల్లి భవన్ ప్రధానోపాధ్యాయులు ప్రభావతి దేవి, ఒలంపియాడ్ ప్రధానోపాధ్యాయులు గిరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

హిందూ దేవుళ్ళను అవమానిస్తే ఊరుకోం..

- పోలీసులకు ఫిర్యాదు చేసిన కళాపీఠం జిల్లా అధ్యక్షుడు ప్రకాష్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మనది హిందూ భారతదేశం ఐనప్పటికీ అన్నిమతాలద్ఏ వైకలుపుకుంటూ లౌకిక రాజ్యాంగం ఏర్పడి అందరం అన్నదమ్ముల్లా వున్న మనదేశంలో బైరి నరేష్ వ్యాఖ్యలు మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా స్వామి అయ్యప్పను కించపరుస్తూ మాట్లాడిన వాడిని కటినంగా శిక్షించాలని శ్రీఆదిభట్ల కళాపీఠం అధ్వర్యంలో విజయనగరం జిల్లా అధ్యక్షులు గోవింద ప్రకాష్ శృంగవరపుకోట ఎస్.కోట పోలీస్ స్టేషన్లో శనివారం రాత్రి పిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ముగ్గు ధర్మారావు, వసంత కృష్ణ, హిందూ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పవన్ వ్యక్తిగత విషయాలు కాక అభివృద్ధిపై జగన్ దృష్టి పెట్టండి...

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: పవన్ కళ్యాణ్ వ్యక్తిగత విషయాలపై కాకుండా రాష్ట్ర అభివృద్ధిపై జగన్ మనసు పెడితే బాగుంటుందని జనసేన నాయకులు గురాన అయ్యలు అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యల మీద పవన్ కళ్యాణ్ పోరాడుతుంటే సమాధానం చెప్పకుండా ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలు కూడా జగన్ ప్రభుత్వం నెరవేర్చలేదంటూ విమర్శించారు.సమాజంలో అలజడి సృష్టించే విధంగా.. ఓటు బ్యాంకు రాజకీయాలను ముఖ్యమంత్రి చేస్తున్నారంటూ విమర్శలు చేశారు.అధికారంలో లేకున్నా పవన్ కళ్యాణ్ ప్రజలకు భరోసా ఇచ్చేందుకు ముందుకు రావడం మానవత్వమని...అలాంటి వ్యక్తి పై పాలన చేతకాని సీఎం జగన్ విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యువశక్తి కార్యక్రమం జనవరి 12వ తేదీన రణస్థలంలో జరుగుతుందని, జిల్లా నుండి యువత హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.యువత ఎదుర్కొంటున్న సమస్యలపై గళమెత్తడం కోసమే 'యువ శక్తి' సభలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సభల ద్వారా జనసేనాని పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని యువతకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సమస్యలు పరిష్కరించాలని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ అన్నారు శనివారం పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ డి వి రమణ ను కలిసి సమస్యలన్ను వివరించారు. వర్క్ అడ్జస్ట్మెంట్ విషయంతో పాటు,రానున్న ఉపాధ్యాయుల బదిలీల్లో అనుసరించ వలసిన పలు అంశాల పై చర్చించారు . కోర్ట్ అదేసానుసారం పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా త్వరితంగా చేయాలని పీ ఆర్ టీ యూ రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు అమరపు సూర్యనారాయణ అన్నారు.2015లో జరిగిన బదిలీ వారు ఈ బదిలీల్లో బదిలీ కావలిసి వస్తే వారికి పాత స్టేషన్ పాయింట్లు ఇవ్వాలన్నారు దీనికి కోర్ట్ తీర్పు ను ఇచ్చిందన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి జక్కు రామినాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ గొట్టాపు ప్రభాకర రావు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భోగి రవి కుమార్,జిల్లా కార్యదర్శి గుల్ల రామినాయుడు పాల్గొన్నారు .

బాలికలపై లైంగిక వేధింపులు ఆపండి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : న్యూ విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో బాలికలపై లైంగిక వేదింపులు ఆపండి అనే నినాదంతో సంవత్సరం ఆఖరి రోజు విజయనగరం డిఫెన్స్ %డ%పోలీస్ అకాడమీ విద్యార్థులతో విజయనగరం నుండి భీమిలీ 32 కిలోమీటర్లు లాంగ్ రన్ నిర్వహించారు.న్యూ విజయనగరం యూత్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ అంబులెన్స్ శివ మాట్లాడుతూ ఎక్స్ఎన్ఎస్‌జి కమాండో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్త్రీ పురుషులు 110 మంది తో ఈ రన్ నిర్వహించాం అని విద్యార్థులు అందరూ ఉత్సాహం గా పాల్గొన్నారు అని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో న్యూ విజయనగరం యూత్ ప్రెసిడెంట్ అంబులెన్స్ శివ, సెక్రటరీ అనిల్ సభ్యులు రాజు, సుందర్ ,అజయ్ వర్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదుకుంటామని చెప్పి అడ్రస్ లేకుండా చేసిన సిఎం : లోక్‌సత్తా

విశాలాంధ్ర-జామి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో రాష్ట్రంలో ఉన్న అన్ని సహకార షుగర్ ఫ్యాక్టరీలను తాను ముఖ్యమంత్రి కాగానే తెరిపిస్తానని చెప్పి అధికారం వచ్చాక రాష్ట్రంలో ఆరు సహకార చక్కెర ఫ్యాక్టరీలను అడ్రస్ లేకుండా చేసారని లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి విమర్శించారు. శనివారం భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని జామిలో చెరకు రైతులతో సమావేశమై చెరకు తోటలను పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే చిత్తూరు జిల్లాలోని చిత్తూరు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, అదే జిల్లాలోని గాజులమండ్యంలోని వెంకటేశ్వర కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, కడపజిల్లాలోని దౌలతాపురంలోని కడప కో-ఆపరేటివ్ షుగర్స్, నెల్లూరు జిల్లా కోవూరు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, గుంటూరు జిల్లాలోని ఎన్వీఆర్ అండ్ ఏడీఆర్ కో-ఆపరేటివ్ షుగర్స్, విశాఖపట్నం జిల్లా తుమ్మపాల వి.వి.రమణ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లను పూర్తి స్థాయిలో మూత వేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీచేసిందని,త్వరలోనే ఏటికొప్పాక, తాండవ,భీమసింగి షుగర్ ఫ్యాక్టరీలను మూత వేసేందుకు తగిన చర్యలకి ప్రభుత్వం సిద్ధమవుతున్నదని విమర్శించారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీని మరింత బలోపేతం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శశి భార్గవి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: అధికారులు, పాలకమండలి సహకారంతో రైతులకు అండగా ఉంటూ, వ్యవసాయ మార్కెట్ కమిటీని మరింత బలోపేతం చేయనున్నామని నూతనంగా నియమితులైన విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ వి వి శశి భార్గవి అన్నారు. శనివారం నాడు విజయనగరం మార్కెట్ కమిటీ పాలకమండలి పదవీ ప్రమాణ స్వీకారం నిరాడంబరంగా జరిగింది. ఉదయం 10 గంటల 45 నిమిషాలకు చైర్మన్ శశి భార్గవి తన తండ్రి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నడిపే న శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులతో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈమెకు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయ ఆవరణలో అధికారికంగా ఆమె చేత, పాలకమండలి సభ్యుల చేత పదవి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా అధికారులు, మండలం నుంచి తరలివచ్చిన వైసీపీ నేతలు చైర్మన్ కు, పాలక మండలి సభ్యులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శశి భార్గవి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని, తనకు పదవి రావడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు లకు కూడా ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. పెద్దల సలహాలు సూచనలతో, పాలకమండలి, అధికారుల సమన్వయంతో మార్కెట్ కమిటీ ని అభివృద్ధి చేస్తామని అన్నారు. తన తండ్రి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నడిపే న శ్రీనివాసరావు సలహాలు సూచనలు కూడా తీసుకుంటానని అన్నారు. రైతులకు అండగా ఉంటూ, రైతు బాగుంటేనే మనం బాగుంటామని, ఆ దిశగా రైతు శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని పాలకమండలి సభ్యులు, అధికారులు కృషి చేస్తామని అన్నారు. రైతు ముంగిటకే ప్రభుత్వం అన్న విధంగా, రైతులకు మేలు జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి గురుమూర్తి, జొన్నవలస పిఎసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాథ్, మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా రంజక పాలన సాగిస్తున్నారని , అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. మహిళ పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీకి శశి భార్గవిని చైర్మన్గా నియ మించడం జరిగిందని అన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ, మార్కెట్ కమిటీ అభి వృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులతోపాటు విజయ నగరం జడ్పిటిసి కెల్ల శ్రీనివాసరావు, పార్టీ జోనల్ ఇన్చార్జులు బొద్దాన అప్పారావు, బోడసింగి ఈశ్వరరావు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్ యక్షులు కర్రోతు నారాయణరావు, పార్టీ నాయకులు బోధన్ని అప్పలకృష్ణ, సత్తిరాజు, సర్పంచులు కునుకు నాగరాజు, కిలారి రాంబాబు, ఎడ్ల ఈశ్వరరావు, నడిమింటి సంతోష్, సుంకరి దుర్గరాజు లతోపాటు మార్కెట్ కమిటీ ఏడి శ్యామ్, కార్యదర్శి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలియజేశారు.